నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 17 మార్చి 2024 12 పేజీలు

# మోగిన ఎన్నికల నగారా



- ఎలక్షన్స్ షెడ్యూల్ ప్రకటించిన ఈసీ
- ఎన్నికల తేదీల ప్రకటన : 16 మార్చి
- నోటిఫికేషన్ జారీ : 18 ఏప్రిల్
- నామినేషన్లకు చివరి తేది : 25 ఏప్రిల్
- నామినేషన్ల పరిశీలన : 26 ఏప్రిల్
- నామినేషన్ల ఉపసంహరణ : 29 ఏప్రిల్
- పోలింగ్ తేది : 13 మే
- ఓట్ల లెక్కింపు తేదీ: 04 జూన్

- లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మే 13న తెలంగాణలో పోలింగ్
- నాలుగవ విడతలో తెలంగాణలో పోలింగ్
- దేశవ్యాప్తంగా ఏడు దశల్లో ఎన్నికలు
- రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు

2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి

లోక్ సభ ఎన్నికలకు కేంద్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూలు ప్రకటించింది. మొత్తం ఏడు దశల్లో పోలింగ్‌ను నిర్వహించేలా ప్రణాళికను రూపొందించింది.మొదటి దశ ఎన్నికలను ఏప్రిల్ 19న మొదలుపెట్టి చివరి దశ పోలింగ్ జూన్ 1న నిర్వహించనున్నది. ఓట్ల లెక్కింపును జూన్ 4న చేపట్టనున్నది. తెలంగాణ మే13న పోలింగ్ జరుగనున్నది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో విడుదల చేసిన షెడ్యూలు ప్రకారం నోటిఫికేషన్ మార్చి 20న జారీ కానున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలయ్యింది.

## కరీంనగర్ ప్రతిమ మల్టీప్లెక్స్ హోటల్ నందు
# పోలీసులు ఆకస్మిక తనిఖీలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- 6 కోట్ల 67 లక్షల నగదు పట్టివేత
- పట్టుబడ్డ నగదును ఐటీ అధికారులకు అప్పగింత
- కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్

2లో






# యూవర్ రోడ్డును 100 ఫీట్లు విస్తరిస్తాం

- రూ.100కోట్లతో రోడ్డు అభివృద్ధి
- తాగు నీటి సరఫరా వేళలు ప్రజలకు తెలియజేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

2లో



## ముగిసిన బండి సంజయ్
# ప్రజాహిత యాత్ర

- ఎంపీ నియోజకవర్గ పరిధిలోని 44 మండలాలు, 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు కొనసాగిన యాత్ర
- ఆఖరిరోజు బెజ్జంకి, తిమ్మాపూర్ మండలాల్లో యాత్ర

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బీజేపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాహిత యాత్ర ముగిసిం ది. ప్రజాహిత యాత్ర చివరి రోజైన శనివారం నాడు తిమ్మాపూర్, బెజ్జం కి మండలాల్లో పలు అభివృద్ధి కార్య క్రమాలకు బండి సంజయ్ శంకు స్థాపన చేశారు. బెజ్జంకి మండలంలో 5, తిమ్మాపూర్ మండలంలో 3 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బెజ్జంకి మండలం లోని గుండారం, బేగంపేట, లక్ష్మీపూర్ (మిగతా 2లో)





# యావర్ రోడ్డును 100 ఫీట్లు విస్తరిస్తాం...

## రూ.100కోట్లతో రోడ్డు అభివృద్ధి

## తాగు నీటి సరఫరా వేళలు ప్రజలకు తెలియజేయాలి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆరు నెలల్లోపు జగిత్యాల జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డును 100 ఫీట్ల వెడల్పుకు విస్తరించి అభివృద్ధి చేస్తామని పట్టబద్రుల ఎమ్మెల్సీ పై జీవన్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం లోని వివిధ విభాగాల అధికారులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందిం చారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ 1994 ఎన్నికలకన్నా ముందు అందరిని ఒప్పించి, ఎటువంటి పరిహారం చెల్లించకుండ పరస్పర ఒప్పందంతో 40ఫీట్ల యావర్ రోడ్డును 60ఫీట్లకు విస్తరిం చామని గుర్తు చేశారు. 2014 తర్వాత 60ఫీట్ల రోడ్డును 100ఫీట్లు విస్తరించాలని తీర్మానం చేసినా, ప్రభుత్వం ఆమోదం తెలిపేందుకు ఐదేళ్లు నాన్చిందన్నారు. రోడ్డు విస్తరణకు ఆమోదం తెలిపిన తర్వాత విస్తరణ కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైంది. రోడ్డు విస్తరణలో చెల్లించాల్సిన పరిహారం చెల్లించకపోవడంతో విస్తరణ పనులు మూలనపడ్డాయి. రోడ్డు విస్తరణ కోసం పరస్పర ఒప్పందం ద్వారా ఒప్పించాలి లేనిపక్షంలో పరిహారం చెల్లించాలి. నిధులు సమకూర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలపై ఉందన్నారు. గత ప్రభుత్వం రోడ్డు విస్తరణకు కావాల్సిన నిధులు సమకూర్చకుండ కేవలం మాటలతో కాలం వెళ్లదీసింది. దీంతో రోడ్డు విస్తరణ సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. యాపర్ రోడ్డు విస్తరణలో ఎంతమొత్తం పరిహారం చెల్లించాల్సి వస్తుందో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అంచనాలు రూపొందించారని అన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు అవసరమైతే రూ.100కోట్లయినా కేటాయిస్తామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోపు ఆరు నెలల్లో యావర్ రోడ్డు 100 ఫీట్లకు విస్తరణ చేపడుతామన్నారు. పరిహారం చెల్లింపు కోసం రూ.100కోట్లు అయినా కేటాయించి విస్తరణ చేపడుతామని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ పదవి కాలం మరో ఏడాది ఉన్నదని పదవి కాలం ముగిసేలోపు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి. రూ. 100కోట్ల నిధులు కేటాయింపజేస్తామన్నారు. బైపాస్ రోడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి కరీంనగర్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ కోసం రూ.14కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు చేశామని అన్నారు. బైపాస్ రోడ్డుతో యవర్ రోడ్డు పై ట్రాఫిక్ తగ్గిందన్నారు. నర్సింగాపూర్ బైపాస్ రోడ్డును కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం వరకు లింక్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించి, పూర్తి చేస్తామన్నారు. జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పదవి బలహీనవర్గాల మహిళకు కేటాయించిన స్థానాన్ని సంవత్సర కాలం నుండి భర్తీ చేయకుండ, చట్టంలో లొసుగు నెపంలో రాజ్యాంగ బద్దంగా బలహీన వర్గాల మహిళకు కేటాయించబడిన చైర్పర్సన్ పదవి స్థానాన్ని ఇతర వర్గాలకు కేటాయించి, మహిళలపట్ల వివక్షచూపారన్నారు. ఏడాదికాలంగా మున్సిపల్ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పై ఉందన్నారు. రేవంత్ రేడ్డి దృష్టికి తీసుకెల్లడం తో, స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలు భర్తీ చేస్తేనే అధ్యక్ష ఎన్నిక నిర్వహించాలనే నిబంధనలను సవరించి, ఖాళీల భర్తీతో సంబంధం లేకుండ చట్టంలో మార్పులు చేసి, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి, మండల పరిషత్ అధ్యక్ష స్థానం భర్తీ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీ ప్రత్యేకత గుర్తింపు పొందింది. తాగునీటి సమస్య తలెత్తకుండ ప్రతి రోజు తాగునీరు సరఫరా చేశామన్నారు. వేసవి కాలం దృష్టా నిత్యం తాగునీరు సరఫరా సమయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వార్డుల వారీగా తాగునీటి సరఫరా వేళలు వెల్లడించాలన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండ ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వారి వివరాలు పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గంపై ఉందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, వీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సిటిజెన్ చార్ట్ ప్రకారం సేవలదించాలి.. గతంలో మున్సిపాలిటీలో ఉన్న గ్రీవెన్స్ చార్ట్ లేకపోవడంపై ఎమ్మెల్సీ జీవన్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గ్రీవెన్స్ చార్ట్ ఏర్పాటు చేసి, తదనుగుణంగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనుమతుల కోసం ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. ఏడాదికాలంగా మున్సిపల్ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. 200 యూనిట్ల లోపు బిల్లు వచ్చే వినియోగదారులు గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు స్థానిక సంస్థల కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. ఎన్నికల నిబంధనల నెపంలో ప్రజలకు అందించే సేవలను నిలుపదల చేయవద్దని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2014కు పూర్వం మున్సిపాలిటీల్లో చేపట్టిన పథకాలు మినహా అదనంగా చేపట్టినవి ఏమీ లేవన్నారు. 2014లో జగిత్యాల మున్సిపాలిటిలో ఉన్న సౌకర్యాలతో సిరిసిల్ల, సిద్ధిపేట మున్సిపాలిటీలతో పోల్చి చూడాలన్నారు. 2014 పూర్వం కాంగ్రెస్ పాలనలో జేఎన్టీయూ కళాశాల, వ్యవసాయ కళాశాల, న్యాక్ శిక్షణా కేంద్రం, శాతవాహన యూనివర్సిటీ పశువైద్య కళాశాల ఏర్పాటు చేశాం. 2014కు పూర్వం సిద్ధిపేట, సిరిసిల్లలో జగిత్యాలలో ఉన్న సౌకర్యాలు లేవని స్పష్టం చేశారు. 2014 తర్వాత సిరిసిల్ల సిద్ధిపేట మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి జగిత్యాల మున్సిపాలిటీలో చేపట్టకపోవడానికి కారణం ఎవరు.. బాధ్యులు ఎవరని నిలదీశారు. రోడ్డు విస్తరణ చేపట్టకపోవడానికి స్థానిక పాలకులు బాధ్యులన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు 200 యూనిట్ల లోపు బిల్లింగ్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోనివారు, దరఖాస్తు చేసుకోవాలని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2008లో 90 గజాల స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి. డబల్ బెడ్ రూం ఇళ్లలో సైతం మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సరఫరా కల్పించి, రెండు నెలల్లో వసతులు కల్పించాలన్నారు. మున్సిపల్ పాలక మండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుర్గయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రతిమ మల్టీప్లెక్స్ హొటల్ నందు పోలీసులు ఆకస్మిక తనిఖీలు

## -6 కోట్ల 67 లక్షల నగదు పట్టివేత

## -పట్టుబడ్డ నగదును ఐటీ అధికారులకు అప్పగింత

## -కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నడిబొడ్డున గల ప్రతిమ మల్టీప్లెక్స్ నందు పెద్ద మొత్తంలో అన్ అకౌ ంటబుల్ నగదు ఉన్నదనే విశ్వసనీయ సమా చారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి టౌన్ ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో ఇద్దరు ఏసీపీ లు, ముగ్గురు ఇన్స్పెక్టర్లు, ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది మొత్తం దాదాపు 30 మంది పోలీసులు హొటల్పై మెరుపు దాడి చేసి తనిఖీలు చేపట్టారు. దాదాపు 8 గంటల శ్రమించి హొటల్లోని అన్నిచోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సెల్లార్లో గల అకౌంట్స్ ఆఫీస్ రూమ్ నందు 6 కోట్ల 67 లక్షల 32వేల 50 రూపాయలు నగదును గుర్తించినట్లు కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్ తెలిపారు. ఇట్టి నగదుకు సంబంధించి ప్రతిమ హొటల్ కు చెందిన జనరల్ మేనేజర్ పి రాఘవేంద్రబాబును వివరణ కోరగా సరైన సమాధానం చెప్పనందున, పట్టుబడిన నగదును పంచుల సమక్షంలో వీడియో చిత్రీకరణలో పంచనామా నిర్వహించి తదుపరి ప్రక్రియ కొరకు ఐటీ అధికారులకు సమాచారం అందించి, అట్టి నగదును ఐటీ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

# ముగిసిన బండి సంజయ్ ప్రజాహిత యాత్ర

(మొదటి పేజి తరువాయి)

గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల కంపౌ ండ్ వాల్ నిర్మాణానికి, బెజ్జంకిలో యాదవ కమ్యూనిటీ హాలు, దాచారంలో కామన్ వర్క్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అట్లాగే తిమ్మాపూర్ మండంలోని రేణి గుంటలో యాదవ కమ్యూనిటీ హాలు ప్రహారిగోడ, మహాత్మానగర్, కొత్త పల్లి గ్రామాల్లో కమ్యూనిటీ హాలు, రాఘవాపూర్ లో బోర్ వెల్ నిర్మా ణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి కొద్ది నిమిషాల ముందే ఆయా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతోపాటు ప్రజాహిత యాత్రను ముగించారు. బండి సంజయ్ కుమార్ ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో పలు శంకుస్థాపనలు చేశారు. ఇక ప్రజాహిత యాత్ర విషయానికొస్తే....తొలిదశలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 మండలాలు (2 మున్సిపాలిటీలు)లతోపాటు మొత్తం 81 గ్రామాల్లో 215 కి.మీల మేరకు ప్రజాహిత యాత్ర సాగింది. జగిత్యాల జిల్లాకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాల్లోనూ ప్రజాహిత యాత్రను పూర్తి చేశారు. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీల్లో బండి సంజయ్ పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాకు చేసిన అభివృద్ధిని, వెచ్చించిన నిధులను పూర్తి వివరాలతో సహా ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లోనూ వీటికి సంబంధించి నిధుల వివరాలతో పోస్టర్లను అంటించారు. మలిదశ యాత్రలో భాగంగా హుస్నాబాద్, హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 29 మండలాల్లోని 131 గ్రామాల్లో బండి సంజయ్ యాత్ర కొనసాగింది. మొత్తం 538 కిలోమీటర్ల మేరకు యాత్ర చేశారు. సిద్దిపేట, హన్మకొండ జిల్లాలకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాల్లోనూ ప్రజాహిత యాత్రను పూర్తి చేశారు. తొలి, మలి విడత కలిపి మొత్తం 44 మండలాల్లోని 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు యాత్ర కొనసాగింది. మొత్తంగా ప్రజాహిత యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఏ గ్రామానికి వెళ్లినా స్థానికులు తరలివచ్చి స్వాగతం పలికారు. ప్రజాహిత యాత్ర ఆద్యంతం కాషాయ సైన్యంలో జోష్ నింపింది. బండి సంజయ్ అడుగులో అడుగు వేస్తూ పార్టీ శ్రేణులు వెంట కదిలాయి. యాత్రలో భాగంగా బండి సంజయ్ గ్రామగ్రామాన తిరుగుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల వారీగా వెచ్చించిన నిధులను లెక్కలతో సహా ప్రజలకు అర్ధమయ్యే రీతిలో తెలియజేశారు. ప్రజల కష్టాలను స్వయంగా అడిగితెలుసుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతి పత్రం ద్వారా సంజయ్ కు తెలియజేశారు. ఇక రాజకీయ అంశాల విషయానికొస్తే ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్.. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తొలివిడత యాత్రలో కాళేశ్వరం, క్రిష్ణా నీటి వాటాల విషయంలో రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయని అడుగడుగునా ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ సహా బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని, వారి ఆస్తులను ఎందుకు జప్తు చేయలేదో అడుగడుగునా నిలదీశారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ వైఫల్యాలను సైతం పదేపదే ఎండగట్టారు. మలి విడత యాత్రలో 6 గ్యారంటీల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగట్టారు. వంద రోజుల గడువు ముగిసినందున 6 గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ పిలుపునిచ్చారు.

# కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో..

**సూర్య చిగురు మామిడి....**



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో శని వారం రాస్తారోకో చేపట్టారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అరెస్టు చేయించి ందని వెంటనే విడుదల చేయాలని హుస్నాబాద్ కరీంనగర్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత రెడ్డి, చిగురుమమిడి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చేర్మెన్ జంగా రమణారెడ్డి,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, జనరల్ సెక్రెటరీ మంకు శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, మైనార్టీ కో ఆప్షన్ సభ్యులు మక్బూల్ పాషా, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్వల రాజేశ్వర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు హనుమాండ్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్,పిల్లి వేణు, శ్యామకూర సంపత్ రెడ్డి, ఎస్.కె సిరాజ్ పాష, యాళ్ల జనార్దన్ రెడ్డి, బుర్ర తిరుపతి, నాయకులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్త కైలాసం, నాగెల్లి రాజిరెడ్డి, దేశినిరాజయ్య, మహంకాళి కొమురయ్య, దొనపాటి కృష్ణారెడ్డి, దరిపెల్లి సంపత్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు, .

# పంటలకు సాగునీరు లేక రైతులు అరగోస పడుతుండ్రు

## - కలెక్టరేట్ ఎదుట ధర్నాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పంటలకు సాగునీరు లేక పొట్ట కొచ్చిన పంటను కాపాడేందుకు అరగోస పడుతున్నారని, జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని., ప్రాజెక్టులలో ఉన్న నీరును సక్రమంగా వినియోగించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై, రైతుల విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. పంటలకు సాగునీరు అందించాలని, ప్రాజెక్టులలో ఉన్న నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక రిజర్వాయర్లు ఉన్న సాగునీరు కోసం రైతులు నానా తంటాలు పడుతున్న దయనీయ పరిస్థితులుతలెత్తయన్నారు.



కాలువల ద్వారా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. రైతులు పంటను కాపాడు కోవడానికి , నీళ్ల కోసం అవస్థలు పడుతున్నా , రైతుల సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని,, రిజర్వాయర్లలో ఉన్న నీటిని సక్రమంగా వినియోగించలేని అసమర్ధ ప్రభుత్వం రాష్ట్రంలో ఉందన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు కింద సాగవుతున్న భూములకు , చివరి ఆయకట్టు ప్రాంతాలకు , ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద సాగు అవుతున్న పంట పొలాలకు తక్షణం నీరు అందించి ఆదుకోవాలని , సాగునీటిని విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు గుర్రల వెంకటరెడ్డి, దండు కొమురయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, జానపట్లస్వామి, అసెంబ్లీ కన్వీనర్ లు, జగన్ రెడ్డి, లక్ష్మారెడ్డి , గౌతమ్, శ్రవణ్ , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, నాయకులు రాజు, సంపత్, శ్రీనివాస్, తిరుపతి, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లహరి శంకర్
- ఎంఎల్సి కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక కక్షపూరితంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్లహరి శంకర్ అన్నారు.ఏంఎల్సి కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తు కరీంనగర్ పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ దృష్టిలో పెట్టుకొని అక్రమంగా అరెస్టు చేశారని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తెలంగాణ ప్రజలు గమనించాలనీ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ భారీ మెజార్టీతో అధిక స్థానాలు సాధిస్తుందని అక్రమ అరెస్టులకు తెరతీసింది.ఈడి అంటేనే మోడి అన్న చందంగా మారింది... ఈడి, ఐటిలను ఇంటి సంస్థలుగా వాడుకుంటుందని అన్నారు.బిజెపి పార్టీ కండువా కప్పుకున్న వారిని పక్కనబెట్టి... మిగతా వారిపై రాజకీయ కక్షల సాధిస్తుంది. ఎలాంటి ఆధారాలు లేకున్నా... ఎంఎల్సి కవితను అక్రమంగా అరెస్టు చేశారనీ అన్నారు.అక్రమ కేసులు ఎత్తివేసే వరకు పోరాటం చేస్తాం... కవితక్క కడిగిన ముత్యమోలే బయటకు వస్తుందని అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మేయర్ వై సునీల్ రావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్,కరీంనగర్ ఎంపిపి. తిప్పర్తి లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ నియోజకవర్గ యూత్ మైనార్టీఅధ్యక్షులు నవాజ్, నాయకులు, కార్యకర్తలు ,మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బేతిగల్ లో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

సూర్య, వీణవంక



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో పోచమ్మ గుడి పునః నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం అర్చకులు నరసింహ చారి, సాగర్ ల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు గుడి ఆవరణలో ప్రత్యేక పూజలు చేసి బేతిగల్ వెలమ సంఘం ఆధ్వర్యంలో గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం నుంచి పనులు ప్రారంభమవుతాయని, అదేవిధంగా భూలక్ష్మి – మాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం కూడా ఏప్రిల్ చివరి వారంలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సూర్య, వీణవంక

ఈనెల 18 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండల కేంద్రంలో జరుగు పదవ తరగతి పరీక్షలకు వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు, ఘన్ముకుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పరీక్ష కేంద్రాలు కొనసాగుతున్నాయి. మొత్తం మూడు సెంటర్లలో ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. ఈ మూడు సెంటర్లలో 315 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలకు జిల్లా విద్యాశాఖ అధికారి చీఫ్ సుపరిండెంట్లు, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్ లు, ఇన్విజిలేటర్ లను, ఇతర సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలోని ప్రధాన కార్యాలయంలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్లు తీసుకురావద్దని, ఒకవేళ ఎవరైనా తీసుకు వచ్చినట్లయితే వారిని సస్పెండ్ చేస్తామని అధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు. విద్యార్థులందరూ కూడా పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

సూర్య, హుజురాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు, టిఆర్ఎస్ కార్యకర్తలు వేల్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో శనివారం చేరారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రణవ్ బాబు కాంగ్రెస్ జెండా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడల అశోక్, మాజీ ఉప సర్పంచ్ ఎనగందుల సమ్మయ్య, అక్కపెల్లి సమ్మయ్య, కొక్కుల రాజేశం, కొక్కుల శంకరయ్య, కొక్కుల శ్రీనివాస్, జెడుల సుధాకర్, కంది నరసింహారెడ్డి, కంది ప్రభాకర్ రెడ్డి, మద్దెల బన్నీ, రైతు నారాయణ, జడల సత్తయ్య, దుస్స సతీష్, దుబాసి దేవి, స్వామి, మధ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీసుల కస్టడీలో మాజీ కొత్తపల్లి ఎమ్మార్వో చిల్ల శ్రీనివాస్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, బాధితుని భూఆక్రమణకు పాల్పడ్డ మాజీ కొత్తపల్లి, మాజీ గజ్వేల్ ఎమ్మార్వో చిల్లా శ్రీనివాస్ ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన విషయం విధితమే. కేసుకు సంబంధించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను, విచారణ కొరకై, కోర్టు ద్వారా 48 గంటల శనివారం ఉదయం 10 గంటలనుండి సోమవారం ఉదయం 10 గంటల వరకు పోలీసు కస్టడీకి తీసుకున్నామని కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.కస్టడీలోకి తీసుకున్న చిల్లా శ్రీనివాస్ నుండి మరింత విలువైన సమాచారం సేకరించేందుకుగాను అతని ఇల్లు, గెస్ట్ హౌస్ ల యందు సోదాలు నిర్వహించిన రూరల్ పోలీసులు పలు కీలక డాకుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్

సూర్య, ఇల్లందకుంట



ఈనెల 18 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో స్థానిక ఇల్లందకుంట పాఠశాల, టేకుర్తి మోడల్ స్కూల్ నందు మొత్తం రెండు సెంటర్లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు . ఈ రెండు సెంటర్లలో 146 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని, ఇట్టి పరీక్ష కేంద్రాలకు జిల్లా విద్యాశాఖ అధికారి చీఫ్ సుపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్ లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలోని ప్రధాన కార్యాలయంలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురావద్దని ఒకవేళ ఎవరైనా తీసుకు వచ్చినట్లయితే అధికారులు వారిని సస్పెండ్ చేస్తారని తెలియజేశారు. విద్యార్థులందరూ కూడా పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని, ఏలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

## రాజకీయ లబ్ధి కోసమే కవిత అరెస్ట్

- మాజీ ఎమ్మెల్యే : రసమయి బాలకిషన్

సూర్య - మానకొండూర్



రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్సీ కవితను కక్షపూరితంగా అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని మానకొండూరు మాజీ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ బీజేపీ పై మండిపడ్డారు. మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఈడి అక్రమ అరెస్టుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కవితను అరెస్టు చేశారని చెప్పుకొచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ కాంగ్రెస్ పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. కావాలనే కక్షపూరితంగా ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.వెంటనే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు దేవ సతీష్ రెడ్డి, శాతరాజు యాదగిరి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పిట్టల మధు,పురం అనిల్,ఎడ్ల సతీష్,పిండి సందీప్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

- పుస్తె, మట్టెలు అందజేత

సూర్య, వీణవంక



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన పోలు బాలయ్య మణెమ్మ ల కూతురు శిరీష వివాహమునకు కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సంస్థ నుంచి అధ్యక్షుడు, సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పాల డైరీ లో పోలు బాలయ్య సభ్యుడని ఈ వివాహానికి పాల డైరీ నుండి తరఫున పుస్తె, మట్టెలను అందజేయడం జరిగిందని సంస్థ అధ్యక్షులు కోట శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నల్లగొని రాజారాం, నోగూరి శ్రీనివాస్, పోలు ఓదెలు, సూపర్ వైజర్ కనికి రాజేందర్, పోలు ఓదెలు, రోడ్ల రాజ కొమురయ్య, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

సూర్య, వీణవంక



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన బండారి రాధ ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని శనివారం పిఎస్ఆర్ యువసేన పింగిళి సంపత్ రెడ్డి, యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు రమేష్, గద్దే శ్రీనివాస్, మ్యాక వెంకన్న, మ్యాక ప్రశాంత్, కాసర్ల వెంకన్న, మ్యాక శ్రీనివాస్ లు పరామర్శించి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేసి వారి సహృదయాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.

# వడ్డీ లేని రుణం మహిళలకు వరం

**- బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుంబిగిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మహిళల సంఘాలు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈసంద ర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిం దని, వంద శాతం వడ్డీ రాయితీ రుణాల



పథకాన్ని గత ప్రభుత్వం అమలు చేసినా వడ్డీని మహిళలకు చెల్లించడంలో విఫలమైందని ఆరోపించారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహకార మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టీ. విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పిప్పరి అనిత మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో పోషన్ పక్వాడ్

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలిం తలు తీసుకోవలసిన ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు పెట్టే అనుబంధ పోషకాహారం గురించి, తల్లులలో ఉన్న రక్తహీనత, పిల్లల బరువులు తీయించడం గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు వి రమాదేవి, ఎస్ రమాదేవి, స్వప్న, జలజ, తల్లులు పాల్గొన్నారు

## మల్యాలలో కవిత అరెస్టుపై బిఆర్ఎస్ శ్రేణులు నిరసన

**సూర్య మల్యాల**



ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో బ్యాంక్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద మండల బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్. మాజీ సర్పంచ్ లు మిట్టపెల్లి సుదర్శన్. బద్దం తిరుపతి.నల్లాల బుచ్చన్న మల్యాల మాజీఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్. బిఆర్ఎస్ మల్యాల పట్టణ శాఖ అధ్యక్షులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి.వేణు రావు. జెఎస్ గౌడ్ గుడిసె రవి బెజ్జంకిచిన్న దుర్గయ్య రాజబాబు.నరేష్ చందు. రంజిత్.తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఆది

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని దేశాయిపెట్ గ్రామంలో శనివారం రోజు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట,పట్నాల మహోత్సవ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మండల ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కు గౌడ సంఘం సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి, భీమారం రెండు మండలాల ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గౌడ కులస్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

**సూర్య, మెట్ పల్లి టౌన్**



విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు అన్నారు. పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఉర్దూ మీడియం స్కూల్లో విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మానసికంగా ఉల్లాసంగా ఉంటూ పరీక్షలపై దృష్టి పెట్టాలని, ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ మర్రి భాస్కర్, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, నాంపల్లి చిన్న శ్రీనివాస్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు, హెచ్ఎం కనకతార, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి శ్యాం ప్రసాద్

**సూర్య ధర్మపురి**



: జగిత్యాల జిల్లా ధర్మపురి మం డల కేంద్రంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ శనివారం ప్రారంభించారు. కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది తదితరులకు వేసవి కాలంలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన న్యాయవాదు లను న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేష్, రామడుగు రాజేష్ , జితేందర్ రెడ్డి, జాజాల రమేష్, బత్తిని ఇంద్రకరణ్, కస్తూరి శరత్, ఎస్ఐ ఉదయ్ కుమార్, ఎక్సైజ్ సీఐ మహేందర్ సింగ్ పాల్గొన్నారు

## గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ

**- దరఖాస్తుల గడువు తీరిపోతున్నదనే ఆందోళన వద్దు**

**- బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల టౌన్**



గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తుల గడువు తీరిపోతున్నదనే ఆందోళన వద్దని జగిత్యాల బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఐకేపీ కార్యాలయాన్ని బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో దరఖాస్తులు తీసుకోరని ఎన్నికల కోడ్ అమలులో ఉన్న గృహ జ్యోతి పథకం ఉచిత విద్యుత్ దరఖాస్తులు స్వీకరిస్తామని, ప్రజలను కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారాలను చేసేవారిని నమ్మవద్దని కోరారు. గృహ జ్యోతి పథకం ఉచిత విద్యుత్ దరఖాస్తు చేసుకొని వారు, మిస్సయిన వారు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ లేదని దరఖాస్తులు నిరంతర ప్రక్రియ అని బల్దియా చైర్పర్సన్ అన్నారు. ఈకార్యక్ర మంలో కౌన్సిలర్లు పద్మా సింగరావు, దాసరి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుని హుండీ ఆదాయం రూ. 31.29 లక్షలు

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ. 31,29,424 లు సమకూరినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆలయంలోని హుండీలు విప్పి లెక్కింపగా జనవరి 11 నుండి మార్చి 16 వరకు 64 రోజులకు వచ్చిన ఆదాయం నగదు రూ. 31,29,424 లు, మిశ్రమ బంగారం 15 గ్రాములు, మిశ్రమ వెండి 4.100 గ్రాములు, 50 విదేశీ కరెన్సీ సమకూరినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రవికిషన్, రేనవేశన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, ఇనగంటి రమా వెంకటేశ్వరరావు, గందె పద్మ, చుక్క రవి, వేముల నరేష్, అక్కెనపల్లి సురేందర్, పల్లెర్ల సురేందర్, సూపరిండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షునికి సన్మానం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



అథ్లెటిక్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నిఖిల్ భరత్ హై స్కూల్ కరస్పాండెంట్ వి.బి మహర్షిని శనివారం కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువే కాకుండా ఆటలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. మీ కృషితో ఆటలలో విద్యార్థులను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్ల ఆనంద్, కోంద్రా అరుణ్, నాగిని సురేష్, ముక్క సంతోష్ పాల్గొన్నారు.

## కొండగట్టులో వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శనివారం వైభవంగా ముగిశాయి. ఈ పవిత్రోఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం ను ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించారుఅనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై 2 కుమారస్వామి ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి యువజన నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శనివారం తెల్లవారుజామున బల్దియా పారిశుద్ధ్య కార్మికులకు వీధుల్లో, రోడ్లపైన పరిశుభ్రంగా ఉండేందుకు చైర్పర్సన్ చిపిర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఇద్దరు ఎస్ఐల బదిలీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల టౌన్ ఎస్ఐ పి. దత్తాద్రిని సిసిఎస్ జగిత్యాలకు, సిసిఎస్ ఎస్ఐ ఏ. నరేశ్ ను జగిత్యాల టౌన్ 1 ఎస్ ఐ గా బదిలీ చేశారు.

# మహిళా శక్తి" అతివలకు ఆర్థిక చేయూత

**- రూ కోటి వరకు బ్యాంకు రుణాలు, బీమా సౌకర్యం. - కోటీశ్వరులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా వచ్చే ఐదేళ్లలో కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు "మహిళా శక్తి" పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వడ్డీ లేని రుణాలను అందించి స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా చేపట్టిన చర్యల్లో భాగంగా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టి ప్రోత్సహిస్తున్నది. ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించి ఉన్నతంగా ఎదిగేలా చేయడమే మహిళా శక్తి ఉద్దేశం. గత పెండింగ్ లో ఉన్న వడ్డీ మాఫీ సొమ్మును విడుదల చేయడంతో పాటు కొత్త పథకాన్ని ప్రారంభించింది. సంఘాల్లోని సభ్యులు మృతి చెందుతే వారు తీసుకున్న రుణం మాఫీ చేసే విధంగా బీమా పథకాన్ని ప్రారంభించనుంది. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలతో పిల్లలకు ఉన్నత చదువులు అందిస్తూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలతో మహిళలకు మరింత ప్రయోజనం చేకూరనుంది.

ఆహార పరిశ్రమలకే ప్రోత్సాహము.

మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటున్నారు. 2012 జనవరి 1న వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించారు. అప్పటినుండి మహిళలు తీసుకున్న రుణాలతో కిరాణం, కంగన్ హాలు, బ్యూటీషియన్లు, బేకరీ, ఇస్త్రరాకులు, వస్త్ర దుకాణాలు, వ్యవసాయము, పిల్లల చదువులు, పుట్టగొడుగులు, పిండి గిర్ని





తదితర కుటీర పరిశ్రమ వ్యాపారాల్లో రాణిస్తున్నారు. వడ్డీ వ్యాపారుల బెడద లేకుండా రుణాలు తీసుకుని తిరిగి కిస్తీలు చెల్లిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 49,435 స్వశక్తి సంఘాల్లో 5,52,656 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. ప్రత్యేక పొదుపు ఆధారంగా ఒక్కో సంఘానికి రూ 3 లక్షల నుంచి రూ10 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నారు. అయితే ప్రతి సంఘానికి వడ్డీ లేని రూ కోటి వరకు రుణాలను అందించనున్నట్లు ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించడంతో మహిళల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వం అందించే రుణాలతో ముఖ్యంగా ఆహార పరిశ్రమల నే ప్రోత్సహించ నుంది. గ్రామస్థాయిలో సిఏ మొదలుకొని సీసీలు, ఏపిఎం, డిపిఎలు సమీక్షిస్తూ 18 ఏళ్లు నిండిన మహిళలను సంఘాల్లో సభ్యులుగా చేర్పిస్తున్నారు. ఒకసారి పొందిన రుణాలు మూడేళ్లలోపు వాయిదా పద్ధతిలో చెల్లిస్తూ ఉంటారు.

**తెలంగాణ "మహిళా శక్తి".**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యతనిస్తూ మహిళలను ఐదేళ్లలో కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో ఈ నెల 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సదస్సులో ఈ పథకాన్ని ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించి మహిళలకు భరోసా కల్పించింది. ఈ పథకంలో స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు లేదా సహజంగా మరణిస్తే గ్రూపు నుంచి తీసుకున్న రుణం మాఫీ చేస్తారు. వారి కోసం ప్రత్యేక రుణబీమా పథకం అమలు చేయనున్నారు. స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 64 లక్షల మంది మహిళలకు ఐదు లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనుంది. ఒక్కో గ్రామ సమస్య పరిధిలోని సంఘాలకు మొదటి ఏడాది రాష్ట్రంలోని 5 వేల గ్రామాలకు 5000 కోట్ల రుణాలను మంజూరు చేయనుంది. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక చిన్నతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనుంది. రూ కోటి వరకు రుణాలను అందించనుంది. మహిళలందరికీ ఉపాధి కల్పించడంతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇప్పించి ఆర్థిక బలోపేతం అయ్యే కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తారు. కుట్టు మిషన్లపై శిక్షణ ఇచ్చి పాఠశాలల దుస్తుల యూనిఫాములను కుట్టించే పనులు అప్పగిస్తారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహార పంపిణీ ఆర్డర్లను స్వయం సహాయక సంఘాలకే అప్పగిస్తారు. దీంతోపాటు మహిళా సంఘాలకు మరికొన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేయనుంది.

**-మహిళల చేతికే పాఠశాలల నిర్వహణ.**

ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం మహిళలే నిర్వహిస్తున్నారు. అదే కాకుండా యూనిఫామ్ దుస్తులు కుట్టే బాధ్యతలు చేపట్టారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి "అమ్మ ఆదర్శ పాఠశాల"ల కమిటీల పేరిట ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో సంఘాలకు కీలక బాధ్యతలు కట్టబెట్టనున్నారు. పాఠశాలల మరమ్మతులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, పాత వాటి పునర్నిర్మాణం, విద్యుదీకరణ, తరగతి గదులు, సౌర విద్యుత్తు పలకల ఏర్పాటు తదితర పనులను అప్పగించనున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో స్వయం సంఘాల మహిళలకు అవకాశం కల్పించి వారి బతుకుల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. వివిధ రకాల పనుల నిర్వహణలో వచ్చే ఆదాయంతో మహిళల బతుకులు మారనున్నాయి.

## గ్రంథాలయాలు.. విజ్ఞాన కేంద్రాలు.

**- ఎంపీపీ నూనెటి సంపత్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గ్రంథాల యాలు ఒక విజ్ఞాన కేంద్రాలుగా ఉపయోగప డతాయని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి లు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన గ్రంథాలయ శాఖను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పోటీ పరీక్షల ఉద్యోగాల కోసం విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సుముఖం నిర్మల మల్లారెడ్డి, జెట్టి దేవన్న, కార్యదర్శులు కేసిరెడ్డి సంతోష్ రెడ్డి, బూర్ల సౌజన్య, నాయకులు నూనేటి కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణం కోసం మహాత్మా గాంధీ ఉపాధి హామీ నుండి 25 లక్షల రూపాయల నిధులతో, రాగినేడు గ్రామంలో ఉపాధి హామీ నిధులనుండి ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం కు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు . అనంతరం బ్రాహ్మణ పెల్లిలో జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి ఫౌర పఠన మందిరన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బండారి రామ్మూర్తి ,ఎంపీ ఓ సుదర్శన్ ఎంపీటీసీ ఎడెల్లి శంకర్, గ్రామ ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు సూత్రపు పరమేష్, గుమ్మడి విజయ్ మంద కొమురయ్య ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం లో తల్లులచే ప్రతిజ్ఞ నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికారాన్ని అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి టీచర్ హాజీర, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జం పేట్ గ్రామానికి చెందిన మూల రమేష్ కు సీఎం సహాయ నిధిలో మంజూరైన రూ 16 వేల సీఎం ఆర్ ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే విజయ రమణారావు అందజేశారు. రమేష్ గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక మాజీ ఎంపిటిసి పోశాల సదానందం గౌడ్ ద్వారా ఎమ్మెల్యే విజయ రమణారావుని కలిశారు. ఈ సందర్భంగా మంజూరైన చెక్కును ఎమ్మెల్యే విజయరమణారావు బాధితుడు రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు, పోచాల సదానందం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ ఆవరణలో పిచ్చి మొక్కల తొలగింపు





**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని మారేడుగొండ గ్రామంలో గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంను 6వ రోజు భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా గాయత్రి డిగ్రీ మరియు పీ.జీ.కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం అలవాటు చేసుకోవాలి, మనతో పాటు అనేకమందిని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా తయారు చేయాలని, ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో అనేక మార్పులు తీసుకురావచ్చని తెలియజేశారు. ఈ ఆరు రోజులు విద్యార్థులు చేసిన సేవాకు వారిని అభినందించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ఆవరణలో గల నర్సరీ నీ సందర్శించి మునుగ, టేకు, చామంతి ఉసిరి, జామ, దానిమ్మ మరియు సీత ఫలం మొక్కలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ ఏ సమద్ అధ్యాపకులు సదానందం, ఆమని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పది పరీక్ష రాసే విద్యార్థులకు ప్యాడులు పెన్నులు అందజేసిన మంథని పోలీసులు



**సూర్య మంథని**

జిల్లా పరిషత్ హై స్కూల్ మంథని బాలుర పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయబోయే 40 మంది విద్యార్థులకు మంథని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకట సాయి,వారి సిబ్బంది ప్యాడ్లు, పెన్నులు, చాకుమర్లు, ఎరేజర్లు, పెన్సిల్లు బహుకరించారు. ఈ సందర్భంగా మంథని సిఐ మాట్లాడుతూ విద్యార్థులు పేద కుటుంబాల నుండి గవర్నమెంట్ పాఠశాలలో చదువుతారు కనుక వారు చదువు పైన శ్రద్ధ పెట్టాలని , చదువే మనకు మంచి భవిష్యత్తు ఇస్తుందని, చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అదేవిధంగా ఎస్ఎస్సి ఎగ్జామ్స్ రాయబోయే తరుణంలో ఏ విధమైన ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ప్రశ్నాపత్రాన్ని చదివి అన్ని అంశాలను కూడా పూర్తిస్థాయిలో జవాబు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఎం రవికుమార్ , అధ్యాపకులు రాజిరెడ్డి , డాక్టర్ దొమ్మటి రవి, మహేందర్ , ఉమా సుందరి,శ్రీనివాస్, శంకర్ ,వినీత,శారద లు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- ప్రతి నోడల్ అధికారి వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలి
- ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాల నిర్వహణ
- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ప్రతి ఎన్నికను ఒక కొత్త ఎన్నికగా మాత్రమే మనం పరిగణించాలని, ఎన్నికల కమీషన్ కేటాయించిన విధులను ఎటువంటి అలసత్వం వహించకుండా సంపూర్ణంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఏ చిన్న పొరపాటు జరిగిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల విధులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి అధికారి తనకు కేటాయించిన విధుల పట్ల అవగాహన పెంచుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర ప్రిసీడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత మొదటి దశ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే ప్రతి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, ఎన్నికలలో వారి బాధ్యతలు విధి నిర్వహణ చేపట్టాల్సిన తీరు, ఎన్నికల కమిషన్ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి, స్ట్రాంగ్ రూమ్ ఇతర ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. ఎన్నికల సందర్భంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, సెక్టార్ అధికారులు, అకౌంటింగ్ బృందాలు, వీడియో సర్వేలెన్స్ బృందాలు, ఈవిఎం యంత్రాలు, పోస్టల్ బ్యాలెట్ తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలను సన్నద్ధం చేయాలని, ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా జిపిఎస్ ట్రాకర్ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో పక్కాగా అమలు చేయాలని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని ఆదేశించారు. 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, సీ.విజిల్, ఎం.సి.ఎం.సి. , మీడియా సెంటర్ లతో కూడిన కంప్లీట్ ఎన్ కోర్ ఐటీ సెల్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ పి. గౌతమి , సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి ఎల్.రమేష్, ఎలక్షన్ నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ కార్మికులను అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుం దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరా వుపేట మండలం బావుసాయి పేటకి చెందిన గల్ఫ్ కార్మికుడు బొడ్డు బాబు మూడు నెలల క్రితం గల్ఫ్ (బహరేన్) దేశంలో ప్రమాదవశాత్తు మృతి చెందగా ప్రభుత్వం తరపున 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ శనివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గల్ఫ్ కార్మికుల సమస్యలపై ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టామని, గల్ఫ్ కార్మికులను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గల్ఫ్ బాధితులకు కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా మొట్ట మొదటి చెక్కు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2వేల మంది గల్ఫ్లో మరణించిగా బాధిత కుటుంబాలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గల్ఫ్ లో చనిపోయిన రాష్టానికి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు మొట్టమొదటి సారిగా వేములవాడ నియోజక వర్గం లోని బావుసాయిపేట, మర్రిపల్లి గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందజేశామని అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ,సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షేక్ యాస్మిన్ పాషా,ఆర్డీవో రాజేశ్వర్,తహశీల్దార్ విజయప్రకాశ్ రావు,,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,గల్ఫ్ సంక్షేమ సమితి నాయకులు భీంరెడ్డీ, నాయకులు నందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే టిఆర్ఎస్ బిజెపి కుట్ర చేస్తున్నాయి

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను అడ్డుకోవడానికి రాజకీయ దురుద్దేశంతో బిజెపి ఈడిని వాడుకొని కవితను అరెస్టు చేసిందని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి లు అవినీతిలో భాగస్వామ్యం ఉంది కాబట్టే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. లిక్కర్ స్కాం కేసులో కవిత అరెస్టు బిజెపి ఓటు బ్యాంకు రాజకీయం కోసమేనని అన్నారు. ఎన్నో ఏళ్లుగా కవిత అరెస్టు చేస్తామని బిజెపి నాయకులు ప్రగల్బాల్ పాలకడం తప్ప చేసిందేమి లేదన్నారు. ఇప్పుడు ఎలక్షన్లు దగ్గర పడుతున్నందున ఈడిని వాడుకొని రాజకీయ లబ్ధి కోసం కుట్ర పన్నుతున్నారని అన్నారు. కెసిఆర్, కేటీఆర్ లు ప్రజాస్వామ్యాన్ని కూనీ చేశారని,వారు మాట్లాడడం విడ్డూరంగా ఉందని,ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు గడ్డం నరసయ్య, లక్ష్మీనారాయణ, వైద్య శివప్రసాద్,గోలి వెంకటరమణ,గోనె ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు..

- డిపిఎంఓ,ఎస్ అధికారులు కాశీనాదం..

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శనివారం రోజు కుష్టి వ్యాధి ఇంటింటి సర్వేను డి పి ఎం ఓఎస్ అధికారులు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఇంట్లో వాళ్ళందరిని క్షుణ్ణంగా పరీక్షించి ఎవరికైనా ఎలాంటి మచ్చలు ఉన్న దగ్గరలో ఉన్న ప్రాథమిక వైద్యకేంద్రంలో ఉన్న వైద్యాధికారి వద్దకు పంపిస్తారు, ఆ తరువాత వైద్యాధికారి పరీక్షించి వ్యాధి నిర్ధారణ చేస్తారు. మందులు కూడా అందిస్తారు. ఈ వ్యాధిని బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయడం జరుగుతుంది. ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు ముఖ్యంగా తెల్లని, ఎర్రని గోధుమ వర్ణం కలిగిన స్పర్శ లేని మచ్చలను కుష్టు వ్యాధిగా గుర్తిస్తారు. మొఖం పై నూనె పూసినట్లు మెరుపును కలిగి ఉండటం, చెవి క్రింది భాగంలో బుడిపేలు కలిగి ఉండటం, కనుబొమ్మలు రాలిపోయి ఉండటం, ముక్కు దూలం నొక్కబడి ఉండటం, అరచేతులు–అరికాళ్ళు మొద్దుబారి ఉండటం కుష్టు వ్యాధి లక్షణంగా భావించవచ్చు. ఈ వ్యాధిని ప్రారంభంలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడే అవకాశం ఉంటుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఈ వ్యాధి దేవుడి శాపం వల్లనో లేదా పాపం వల్లనో రాదు, ఈ వ్యాధి మైకొబ్యాక్టీరియం లెప్రే అనే సూక్ష్మ క్రిమి ద్వారా సోకుతుంది. ఇది గాలిద్వారా సంక్రమిస్తుంది. ఈ వ్యాధి క్రిమి మన శరీరంలో ప్రవేశించిన 2 నుండి 5 సంవత్సరాలలో ఈ వ్యాధికి సంబందించిన లక్షణాలు కనిపిస్తాయి. కుష్టు వ్యాధిని మన జిల్లాలోనే కాదు మన రాష్ట్రం నుండే కాదు మన దేశం నుండి తరిమేయవచ్చు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ, ఎస్ రేవూరి కాశీనాథం, రెబెల్లి శ్రీనివాస స్వామి ,సూపర్వైజర్ శశి కుమార్, ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్లు అనసూర్య తదితరులు ఉన్నారు.

# రాజన్న సేవలో ప్రముఖులు

**సూర్య వేములవాడ**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఇరువురు ప్రముఖులు వేర్వేరు సమయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉపలోకయుక్త జస్టిస్ వి.నిరంజన్ రావు స్వామి వారి దర్శనం అనంతరము నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు. మరో కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వామివారి పూజ అనంతరము కోడె ముక్కులు చెల్లించుకున్నారు కళ్యాణమండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేసి పర్యవేక్షకులు బి తిరుపతిరావు లడ్డు ప్రసాదం అందించారు.

# బిఆర్ఎస్ కు షాక్... పార్టీకి కౌన్సిలర్ల రాజీనామా

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ ముగ్గురు కౌన్సిలర్లతోపాటు ఒక అర్బన్ బ్యాంకు డైరెక్టర్ రాజీనామా చేశారు. బిఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ కౌన్సిలర్లు షాకిచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి ముగ్గురు కౌన్సిలర్లు తో పాటు ఒక అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. 13వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ళ శైలజ,21వ వార్డు కౌన్సిలర్ వేముల రవి,25వ వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ ఈరోజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కౌన్సిలర్ల రాజీనామా పై పట్టణంలో చర్చని అంశంగా మారింది. వీరంతా గతంలో స్వతంత్ర అభ్యర్థులుగా వార్డు కౌన్సిలర్ గా గెలిచినవారే.

# గ్రామ ముదిరాజ్ సంగం అధ్యక్షుడు గా జంగిడి మధు.

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల తడగొండ గ్రామ ముదిరాజ్ సంగం అధ్యక్షుడుగా శనివారం జంగిడి మధు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . జంగిడి మధు మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన ముదిరాజ్ కుల సభ్యులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యులు గరిగంటి రాములు, మామిండ్ల భూమయ్య,పాక శంకర్, పాక రవి,పిట్టల మల్లేశం, పిట్టల అఖిల్, మామిండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# టాస్క్ సెంటర్‌ను యువత వినియోగించుకోవాలి

## -మార్కెట్ కు నైపుణ్యాలను అప్ డేట్ చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మన కెరియర్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మార్కెట్ డిమాండ్ ప్రకారం ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాస్క్ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు విద్యార్హతలతో పాటు ఇతర నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని, మార్కెట్ లో వివిధ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు ముందస్తుగా అందించి ఉద్యోగ నిర్వహణకు వారిని సన్నద్ధం చేసేందుకు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభించామని, జూన్ మాసంలో కంపెనీలు ఉపాధి డ్రైవ్ చేపడతాయని, అంతకంటే ముందు ఒక బ్యాచ్ కు శిక్షణ అందించి వారిని సన్నద్ధం చేసేందుకు టాస్క్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, టాస్క్ సెంటర్ ద్వారా విద్యార్థులకు 110 కు పైగా వివిధ రకాల కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ అవకాశాలను యువత వినియోగించుకొని జీవితంలో ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మన జీవితంలో ఆశించిన లక్ష్యాన్ని సాధించేందుకు మన నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు అప్ డేట్ చేసుకోవాలని, నూతన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. యువత



నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణ సహకారం అందిస్తామని, వారికి అవసరమైన గైడెన్స్, నైపుణ్య శిక్షణను టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుంద ని, ఉద్యోగం కోసమే కాకుండా చిన్న, చిన్న వ్యాపారాలు ప్రారంభించడం కోసం అవసరమైన గైడెన్స్ సైతం టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు. పోటీ ప్రపంచంలో మనం నిలదొక్కుకోవా లంటే మన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని, ప్రపంచంలో వస్తున్న మార్పులకు సన్నద్ధం కావాలని, గతంలో కేవలం విద్యార్హతలతో మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ప్రస్తుతం విద్యార్హతలతో పాటు తప్పనిసరిగా నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో 1500 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 300 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని, 500 మంది ఎంపిక ప్రక్రియలో ఉన్నారని, అవసరమైన శిక్షణను అందించేందుకు టాస్క్ సెంటర్ కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. టాస్క్ సెంటర్ వద్ద అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా టాస్క్ సెంటర్ ను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని, పెద్దపల్లి జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సంపూర్ణ సహకారం అందజేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంతో సమాంతరంగా పెద్దపెల్లి యువత ఎదిగేందుకు విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి అవసరమని, దీనికోసం ప్రత్యేకంగా టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రికి, పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ నైపుణ్యం గల అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, మార్కెట్ డిమాండ్ అనుగుణంగా అవసరమైన కోర్సులను పూర్తి చేసి ఉపాధి సాధన దిశగా యువత ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 12 టాస్క్ కేంద్రాలు ఉన్నాయని, 750 పైగా విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఇప్పటివరకు 18,000 మంది ఫ్యాకల్టీ 9 లక్షల పైగా యువతకు టాస్క్ ద్వారా శిక్షణ అందించామని, 110 పైగా కోర్సులకు శిక్షణ అందిస్తామని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ అందించడంతోపాటు ప్రత్యేక ఉపాధి డ్రైవ్ లు, వినూత్న ఆలోచనలకు తోడ్పాటు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ ఏ.గంగా ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్....

## చేతి పంపులకు మరమ్మత్తులు..

### -సూర్య కథనానికి స్పందించిన అధికారులు...

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో ప్రజల తాగునీటి కష్టాలపై సూర్య దినపత్రికలో గురువారం 'పల్లెల్లో తాగునీటి కష్టాలు' అనే శీర్షికన వార్త ప్రచురించగా అధికారులు స్పందించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చేతి పంపులకు శనివారం మరమ్మతులు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోరుబావులకు గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది మరమ్మతులు చేపట్టడం ద్వారా తమ తాగు నీటి కష్టాలు తీరనున్నాయని ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా సూర్య దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అవినీతి సొమ్ముతో లోక్ సభ ఎన్నికల బరిలో నిలవాలని చూస్తున్న బిఆర్ఎస్

### -కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అవినీతి సొమ్ముతో లోక్ సభ ఎన్నికల బరిలో నిలవాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తున్నదని కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. కరీంనగర్ పట్టణంలోని విఆర్ఎస్ నేత మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కు చెందిన వ్యాపార సంస్థ అయినటువంటి ప్రతిమ మల్టీప్లెక్స్ లో పోలీసులు విశ్వసనీయ సమాచారంతో తనిఖీ చేయగా 6 కోట్ల 66 లక్షల రూపాయల అవినీతి సొమ్ము దొరకడం విచారకరం అని అన్నారు. కేవలం లోక్సభ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఎన్నికల కోడ్ ప్రకటించే రోజు వరకు వినోద్ కుమార్ కు చెందిన ఈ వ్యాపార సంస్థలో 6 కోట్ల రూపాయలు దాచిపెట్టడం జరిగిందంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ వ్యాపార సంస్థలలో టిఆర్ఎస్ నేతలు ఎన్ని కోట్ల రూపాయలు అవినీతి సొమ్మును దాచి పెట్టారో అని అనుమానాలకు దారితీస్తుంది అని అన్నారు. అవినీతి సొమ్ముతో ప్రజలను, డబ్బు ఆశతో రాజకీయ నేతలను ప్రలోభ పెట్టడానికి అవకాశం లేకుండా పూర్తి శాంతియుత వాతావరణంలో రాబోయే ఎన్నికలు నిర్వహించే విధంగా పోలీసులు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆ డబ్బులు ఎవరివి...?

### -కాళేశ్వరం కమీషన్లతో ఓట్లు కొనేందుకు కుట్ర

### -కవిత అరెస్ట్ ఓ డ్రామా -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



కరీంనగర్ ప్రతిమ మల్టిప్లెక్స్ లో దొరికిన రూ. 6 కోట్ల 67 లక్షల డబ్బు ఎవరివని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం వేములవాడలో మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై విమర్శలు గుప్పించారు. బీఅర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్ల రాష్ట్రంలో అవినీతి అక్రమాలు భారీగా జరిగాయని ఆరోపించారు. కేసీఅర్ అత్యంత సన్నిహితుడు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ దే ప్రతిమ హోటల్ అని చెప్పారు. ఆర్టీసీ స్థలంను లీజుకు తీసుకుని ప్రతిమ మల్టిప్లెక్సీ కట్టారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే విచ్చల విడిగా డబ్బుల పంపిణీ చేసేందుకు బీఅర్ఎస్ నేతలు ప్లాన్ చేశారని ఆరోపించారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న డబ్బులతో మళ్ళీ ఎంపీ ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం కేసీఅర్ కుటుంబంకి కామధేనుగా మారిందన్నారు. కవిత అరెస్ట్ ఓ డ్రామా అని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల కోసమే బీజెపీ, బీఅర్ఎస్ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఅర్ఎస్ ఒక్కటే అని ప్రజలు అనుకుంటున్నారని బీజెపీ నేతలే గతంలో ఎన్నో సార్లు చెప్పారన్నారు. బీజెపీ, బీఅర్ఎస్ ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మరని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ ఎంపీ స్థానాలు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**సూర్య, కరీంనగర్ రూరల్**

అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు,స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా?వి. నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గణితానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపున్నదని విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు, విద్యార్థులు తరగతిగదుల్లోని విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా విశ్లేషిస్తు వివిధ అంశాలపట్ల పట్టు సాధించాలని కోరారు. ఈ పరీక్షలో కె. హవిష్ తేజ్, 3వ తరగతి, ఎ. విహాన్ క్రిష్ణ, 3వ తరగతి, జి. జోయల్ దేవిస్, 4వ తరగతి, బి. కార్తికేయ, 4వ తరగతి, సి. హెచ్ దుర్శెట్టి, 5వ తరగతి, శివస్మరన్ రెడ్డి, 6వ తరగతి, టి. అమిత విక్రమ్, 7వ తరగతి, ఎ. గౌతమి, 7వ తరగతి, హర్ష అమిరిశెట్టి, 8వ తరగతి, అక్షిత, 9వ తరగతి, బి. ఆకృతి, 9వ తరగతి తదితరులు అత్యుత్తమ ప్రదర్శనతో బంగారు పతకాలతో పాటు ఎక్సెన్సి సర్టికేట్లను గెలుపొందారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలో ఉన్న శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బి టెక్, ఎం.బీ.ఎ 2024 బ్యాచ్ తొమ్మిది మంది విద్యార్థులు ఇటీవల నిర్వహించిన వెరైటీ నాలెడ్జ్ పేటి సొల్యూషన్స్ హైదరాబాద్ కు ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికైనారని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు రూ. 5.4 లక్షల వార్షిక వేతనం ఉంటుందని తెలిపారు. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన పిపిటి ప్రజెంటేషన్ పరీక్ష, మౌఖిక పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ ఆధారంగా ప్రతిభ చూపిన తొమ్మిది మంది విద్యార్థులను ట్రైనీగా ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు కంపెనీలో ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉండాలని, వారు చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చకూర్చాలని కోరారు.ఇట్టి సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాత డా. జి. వెంకటేశ్వర్లు, డా. ఎ. ప్రసాదరాజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రైవేటు ఆర్డర్లు పొందేందుకు నేత పరిశ్రమ కృషి చేయాలి

**- చేనేత జౌళి శాఖ సంచాలకులు అలుగు వర్షిణి - ఆసక్తి గల పవర్లూమ్ ఆసాములకు సూరత్ లో శిక్షణ అందిస్తాం**

**- సెప్టెంబర్ నాటికి పాత బకాయిలు చెల్లించేలా చర్యలు - సొంతంగా మార్కెటింగ్ చేసుకునేలా వస్త్ర ఉత్పత్తులు రూపొందించారు**

సూర్య రాజన్న సిరిసిల్ల.



సిరిసిల్లలోని పవర్లూమ్ కార్మికులు, ఆసాములు ప్రైవేట్ వస్త్ర పరిశ్రమ నుండి ఆర్డర్ల సాధన దిశగా కృషి చేయాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు అలుగు వర్షిని సూచించారు. శనివారం ఆమె సిరిసిల్ల నేత కార్మికుల సమస్యల పరిష్కారం పై జిల్లా కలెక్టరేట్లోని మినీ సమావేశం మందిరంలో కార్మిక సంఘాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అలుగు వర్షిని మాట్లాడుతూ మార్కెట్ లో పోటి పడేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ, ఇతర సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సిరిసిల్లలో పరిశ్రమల మనుగడకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, అదే సమయంలో పూర్తిస్థాయిలో ప్రభుత్వం పై ఆధారపడటం మంచిది కాదని అన్నారు.ప్రైవేటు రంగంలో గల అవకాశాలను సైతం అన్వేషించాలని నేత పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వం ఉన్న అవకాశాల మేరకు మాత్రమే బట్ట తయారీ కోసం ఆర్డర్లు ఇవ్వగలుగుతుందని అంతకుమించి సాధ్యం కాదని స్పష్టం చేశారు. త్వరలో సిరిసిల్లతో పాటు నారాయణపేట, చౌటుప్పల్ వంటి ప్రాంతాలలో సైతం చేనేత క్లస్టర్లు రానున్నాయని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే పని కల్పించే అవకాశం ఉండదని అన్నారు. ఆసక్తి గల ఆసాములకు , నేతన్నలను బృందంగా ఏర్పాటు చేసి సూరత్ లో వస్త్ర పరిశ్రమ పనితీరు పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. తమిళనాడు, సూరత్ వంటి ఇతర ప్రాంతాలో ఉన్న వస్త్ర పరిశ్రమల వద్ద నుంచి మన వద్ద అందుబాటులో ఉన్న టెక్నాలజీతో రూపొందించే బట్ట ఆర్డర్లు సాధించే ప్రయత్నం చేయాలని ఆమె సూచించారు. చేనేత పవర్లూమ్ రంగంలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతికత, ప్రింటింగ్ యూనిట్, ప్రాసెసింగ్, కట్టింగ్ యూనిట్స్ పై అవగాహన కల్పించుకుని సొంత పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించా లనుకునే వారికి వసతి కల్పిస్తామని అన్నారు. చేనేత రంగంలో నూతన టెక్నాలజీని అలవ ర్చుకోవాలని, బ్యాంకు రుణాలు ద్వారా కొత్త యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్న ఆమె అనవసరపు ధర్నాలు పోరాటాలు చేయవద్దని సూచించారు. తయారు చేసే వస్త్రంలో మంచి నాణ్యత ఉంటే అధిక ఆర్డర్లు అవే వస్తాయని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వం నూలు పై అందించే సబ్సిడీని ఎప్పటికప్పుడు సకాలంలో విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా పాత బకాయిలను సైతం సెప్టెంబర్ నాటికి అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గత 7 సంవత్సరాల నుంచి బతుకమ్మ చీరలు, ప్రభుత్వ బట్టలకు సంబంధించిన ఆర్డర్లు అందిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని, ప్రభుత్వం పైనే ఆధారపడకుండా బహిరంగ మార్కెట్ లో గల అవకాశాలను అంది పుచ్చుకోవాలని కోరారు. ప్రైవేట్ రంగంలో నిలదొక్కుకునేందుకు నేత కార్మికులకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క నేతన్న కార్మికుడు తప్పనిసరిగా టి నేతన్న యాప్ లో వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం సిరిసిల్ల చేనేత కార్మిక సంఘం నాయకులు వారి డిమాండ్లను తెలియజేస్తూ మెమోరండం అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.గౌతమి, నేత కార్మికులు, ఆసాములు , కార్మిక సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో ఈజీఎస్ పనుల ప్రారంభం

సూర్య తిమ్మాపూర్



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మంజూరైన ఈజీఎస్ పనులను శనివారం పోరండ్ల, మన్నెంపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రారంభం చేసారు.ఈజీఎస్ 2023 ఏడాది కి గానూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా 3 గ్రామాల్లోని సిసి రోడ్ల నిర్మాణం కోసం రూ.55 లక్షల లను మంజూరు చేశారని బీజేపీ నాయకులు తెలిపారు.మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఎడ్ల రాజిరెడ్డి,గొల్ల గణేష్,చింతల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి కృష్ణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రెడ్డి తిరుపతి రెడ్డి,ఆరెల్లి వీరగౌడ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించిన ఎంపీ కి ఆయా గ్రామాల ప్రజలు, బీజేపీ కార్యకర్తలు ధన్యవాదములు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**-5 కేంద్రాలు....870 మంది విద్యార్థులు**

సూర్య, హుజురాబాద్:



రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18 నుండి 30వ తేదీ వరకు జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు హుజురాబాద్ మండలంలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు విద్యాశాఖ అధికారులు చేశారు. హుజురాబాద్ పట్టణంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు వ్రాసే విద్యార్థుల కోసం నాలుగు పరీక్ష కేంద్రాలు చెల్పూర్ లో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ మండలంలో 12 జిల్లా పరిషత్ పాఠశాలు, ఒక హై స్కూల్, 10 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని ఆయన తెలిపారు. పట్టణంలోని ఐదు సెంటర్లలో న్యూ శాతవాహన లో 153 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 180 మంది రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేట్ 33 మంది విద్యార్థులు, మాంటిస్సోరి లో 144 మంది విద్యార్థులు, చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఆయన తెలిపారు. మొత్తం పది పరీక్షకు 837 రెగ్యులర్, 33 మంది ప్రైవేట్ విద్యార్థులు హాజరుకానున్నారు. తమ పిల్లలను పరీక్ష కేంద్రాలకు సకాలంలో పంపించాలంటూ తల్లిదండ్రులను ఆయన కోరారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రంలో ఛీఫ్ సూపరిండెంట్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లతో పాటు ఇన్విజిలేటర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులతో బందోబస్తు ఉంటుందని ఆయన తెలిపారు.

## రికార్డు సృష్టించిన ఓసీపీ -1 ప్రాజెక్ట్

**-ఒక్క రోజు 20 గంటలు పని చేసిన యంత్రాలు**

**-ఉద్యోగులను అభినందించిన సీ.అండ్.ఎం.డి బలరాం**

సూర్య సెంటినరీ కాలనీ



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఉద్యోగులందరినీ శనివారం సీ.అండ్.ఎం.డి నూనవత్ బలరాం, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి.కే శ్రీనివాస్ లు అభినందించారు. శుక్రవారం నుంచి శనివారం తెల్లవారుజాము వరకు 3 షిఫ్ట్ లలో కే -10, టి.హెచ్ -9, టీ.హెచ్ -14 షావెల్స్ 24 గంటల కు 20 గంటలు పని చేశాయని ఆర్.అండ్.డి,ఎస్టేట్ జీ.ఎం ఎస్.డి.ఎం. సుభాని, డైరెక్టర్ ఓఎస్డీ డి.లలిత్ కుమార్, ఓసీపీ -1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ తెలిపారు. మార్చి నెలలో 'ప్రొడక్షన్ డే' సందర్భంగా ప్రతి ఉద్యోగి తమ వంతుగా ముందుకు వచ్చి ప్రతి రోజు 11 వేల టన్నులు సాధించాల్సి ఉండగా, 18 వేల టన్నుల ఉత్పత్తి సాధించారు. ఒక్క రోజు లో ఓసీపీ -1 లో సుమారు 3 వందల మంది ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషి తో రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించారు. ఓసీపీ -1 లో 2023 -24 వ సంవత్సరానికి 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు నిర్దేశించగా, ఇప్పటికే 28 లక్షల గాను 34.50 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించారు. మార్చి నెలకి వరకు 16 రోజులు ఉండగా, మరింత బొగ్గు ఉత్పత్తి సాధించి రికార్డు సాధిస్తామన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకు సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించి గతంలో రికార్డు సృష్టించారు. కాగా సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ సీ అండ్ ఎం డి నునవత్. బలరాం, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి.కే.శ్రీనివాస్ ఉద్యోగులతో మాట్లాడి, ఇదే స్ఫూర్తితో ముందు సాగాలని పిలుపునిచ్చారు.ఓసీపీ-1 ఉద్యోగులందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ హరిజన్, ఐఈడీ ఏజీఎం కాలేపు చంద్రశేఖర్,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్ రావు,ఐ.టీ అధికారిణి రాజేశ్వరి,అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి, డీ వై పీఎం గుర్రం శ్రీహరి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి

సూర్య, హుజురాబాద్

ఈనెల 18వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని తెలంగాణ విద్యార్థి యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము వేర్వేరు ప్రకటనలో కోరారు. హుజురాబాద్ పట్టణంలో ఐదు సెంటర్లలో పరీక్షలు రాసే విద్యార్థుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీరు, విద్యుత్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్ష సెంటర్ లో వైద్య బృందం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**- మరొకరికి గాయాలు**

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం కేశవపట్నంకు చెందిన కెంసారపు తిరుపతి (40), మహమ్మద్ గఫార్ ఇద్దరు కలిసి ఓ పని నిమిత్తం టాటా ఏసీ ఆటోలో హైదరాబాద్ కు వస్తున్నట్లు చెప్పారు. గ్రామ శివారులో రహదారిపై నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టినట్లు చెప్పారు. డ్రైవర్ గఫర్ తిరుపతిలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తము ఆస్పత్రికి తరలించగా తిరుపతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రథమ చికిత్స అనంతరం గఫార్ ను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. సమాచారం అందుకున్న సిఐ బొల్లం రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. రహదారిపై ఎలాంటి సూచికలు, లైట్లు పెట్టకుండా నిర్లక్ష్యంగా లారీని రోడ్డుపై నిలిపి ప్రమాదానికి కారణమని మృతిని భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జమ్మికుంట సిఐ వరగంటి రవి**

సూర్య, వీణవంక:

జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలనీ జమ్మికుంట సిఐ వరగంటి రవి అన్నారు. శనివారం మండలములోని ఘన్ముకుల గ్రామంలో ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రత దళాలు, జవాన్లతో కవాతు జరిపింది. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ ప్రజలు ఎవ్వరి ఒత్తిడిలకు లొంగకుండా, భయభ్రాంతులకు గురికాకుండా ఓటు వినియోగించుకోవడానికి ఈ కవాత్ ను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఎవ్వరైనా ఇబ్బందులకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు. అందుకని ప్రజలంతా ఓటును నిర్భయంగా వేసుకోవాలని అన్నారు.



# బిఆర్ఎస్ పై బిజెపి, కాంగ్రెస్ పార్టీల కుట్ర

## -ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నా

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ ఉద్యమ పార్టీ అయినా బిఆర్ఎస్ పై బిజెపి, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా కుట్రలు చేస్తున్నారని, ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి గులాబీ పార్టీని కట్టడి చేయాలని చూస్తున్నారని పలువురు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి, కరీంనగర్ - వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపికి, మోడీకి వ్యతిరేకంగా టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన ఈడి పోలీసులు ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కక్షపూరితంగా ఒక మహిళా ప్రజా ప్రతినిధి అని కూడా చూడకుండా రాత్రి వేళలో



అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం అత్యంత దారుణమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని అప్రతిష్ట పాలు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే బిజెపి, కేంద్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు తెరలేపిందని వారు అన్నారు. లిక్కర్ కేసులో కవితకు సంబంధం లేదని గతంలోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని మరిచి, మళ్ళీ కొందరిని అప్రూవర్ గా మార్చి తప్పుడు సమాచారంతో బలవంతంగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారని వారు అన్నారు.

కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన టిఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు ఎదుర్కోలేరని, ప్రజలలో బిఆర్ఎస్ పార్టీకి ఎనలేని ఆదరణ ఉన్నదని, కుట్రలు, కుతంత్రాలు చేసి కవితను లిక్కర్ కేసులో ఇరికించారని, వెంటనే ఆమెను విడుదల చేసి క్లీన్ చీట్ ఇవ్వాలని అన్నారు. ధర్నా అనంతరం పోలీసులు టిఆర్ఎస్ పార్టీ నేతలను, ప్రజా ప్రతినిధులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్, జమ్మికుంట పట్టణ, మండల శాఖ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సంఘం ఐలయ్య, టంగుటూరి రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు వర్దినేని రవీందర్ రావు, సంపత్ రావు, సత్యనారాయణ రావు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన తోడేటి రవి ఇటీవల మృతిచెందగా, శనివారం వారి కుటుంబాన్ని పొను గోటి శ్రీనివాసరావు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ బషీర్ లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. వారి వెంట, జాడి రాజేశం, మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్ నారాయణ,చుక్క శంకర్ రావు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## మాస్ట్రోలో వీడ్కోల వేడుకలు

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోని మాస్ట్రో బాలికల జూని యర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోల వేడుకోలను ప్రథమ సంవత్సర విద్యార్థులు ఘనంగా ఏర్పాటు చేశారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, లక్ష్యా లకు అనుగుణంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముఖ్యర చంద్రశేఖర్ ,రాజు ,ప్రైవేట్ కళాశాల కరస్పాండెంట్లు తుమ్మనపల్లి సత్యనారాయణ, బండి మహదేవ్, సిహెచ్ రాజేష్, దీపక్, ఎమ్మె భారీ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పత్రాలను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోని పురాతన వెంక టేశ్వరఆలయం, అనుబంధ షాపింగ్ కంప్లెక్స్ నిర్మాణం కోసం, టి టి డి కల్యాణమంట పఅభివృద్ధి కోసం తెలంగాణా ప్రభుత్వం కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సిఫారసు మేరకు70లక్షల యాభై వేల రూపాయలు, షాది ఖానా కు 38 లక్షల రూపాయలు మంజూ రు చేయగజువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సూచనలమేరకు శనివారం ప్రొసీడింగ్స్ పత్రాలను కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందచేశారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, మున్సిపల్ కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణం, ఆడేపు మధు, సంఘ లింగం, పుప్పాల ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య, దండవేణి వెంకట్, పట్టణ సహాయ కార్యదర్శి ఏంబేరి సత్యనారాయణ, చిట్టి మిల్లి రంజిత్, నాయకులు కటుకం దివాకర్, నేమూరి భూమయ్య, పసుల కృష్ణ ప్రసాద్, వెలువాయి కరుణాకర్, మార్గం ప్రతాప్, వెంకటస్వామి, దశరథం, రేగుల భూమానందం, సంబోజి మధు, విజయ్ కుమార్, ముల్క ప్రసాద్, గొల్లపెల్లి ఎల్లా గౌడ్, యతి రాజం నరసయ్య,ఎం ఏ నయీమ్, కౌన్సిలర్ అన్వర్, రియాజ్ ,రఫీ దిన్ ,ఖయ్యూం, సజ్జు ,రహీం ,ముజ్జు, రియాజ్, రిజ్వాన్ ,అక్బర్ , సోగ్రబి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి బీరువా అందజేత

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామ వైద్య సిబ్బంది కోరిక మేరకు ఔషధాల నిల్వ, రిజిస్టర్ ల నిర్వహణ కోసం రాజారాం పల్లి గ్రామానికి చెందిన సంగ రమేష్, ఏలేటి భాస్కర్ రెడ్డి లను బీరువా కావాలని కోరగా తక్షణమే స్పందించి శనివారం 11వేల రూపాయల విలువైన బీరువాను స్థానిక ఎంపీటీసీ సమక్షంలో సంగ రమేష్ ఏలేటి భాస్కర్ రెడ్డి లు వైద్య సిబ్బందికి అందజేశారు. అడగగానే బీరువా అందజేసిన సంగ రమేష్ ఏలేటి భాస్కర్ రెడ్డి లకు వైద్య సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాచర్ల రమేష్, సంగ సంజీవ్, సింగారం గంగరాజు, ఈరు కుమార్, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ఉత్సవ కమిటీ నియామకం

**సూర్య ధర్మపురి**

ఈ నెల 20 నుండి మే 1 వరకు ధర్మపురి క్షేత్రంలో జరగనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు నూతన కమిటీని నియమించినట్లు దేవాదాయ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిటీ సభ్యులుగా జక్కు రవీందర్, ముత్తినేని మల్లేష్, బాదినేని సత్యనారాయణ, రామ్దేని మొగిలి, దాసరి పురుషోత్తం, ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, పసుపునూటీ శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లశెట్టి సుజాత నందయ్య స్వామి, కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సహకరించిన ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కమిటీ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీసీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో 10 లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపిటిసి యాస్మీన్ ఫిరోజ్ పాషా శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,నాయకులు బైరగొని నందు గౌడ్,గొట్టే రుక్మిణి, యూత్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు ఎక్కలదేవి శ్రీనివాస్ , భైరగోని శ్రీనివాస్ అనిల్ బోడ్డు రాములు తిక్కల పోచయ్య దర్ర రవి, తిక్కల దేవేందర్, చొక్కల దెవయ్య, సయ్యద్ జాఫర్, జంగం సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.



## నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న వైద్యుని అరెస్ట్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ప్రముఖ ఈ ఎన్ టి వైద్య నిపుణుడు డా. మదన్ మోహన్ నార్కోటిక్స్, సైకోట్రోపిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని విచారణలో గుర్తించామని జగిత్యాల డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కుషాయి గూడ లోని ఓ ఇంట్లో డ్రగ్స్ అమ్ముతున్నారనే సమాచారం మేరకు యాంటి నార్కోటిక్ బ్యూరో, ప్రోహి బిషన్, ఎక్సైజ్, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ కమీషనర్, కుషాయి గూడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున నార్కోటిక్ డ్రగ్స్ స్వాదీనం చేసుకున్నారని, విచారణలో జగిత్యాల కు చెందిన వైద్యుడు ఈ డ్రగ్స్ 2 సంవత్సరాలుగా సరఫరా చేశాడని గుర్తించారన్నారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు జగిత్యాలలో డా. మదన్ మోహన్ హాస్పిటల్ లో మెడికల్ షాపులో శుక్రవారం కరీంనగర్, నిజామాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.శ్రీనివాసులు, ఎన్. నర్సయ్య, కరీంనగర్ డి ఐ కార్తీక్ భరద్వాజ తో కలిసి తనిఖీలు నిర్వహించగా సర్జరీ లో వాడడం కోసం అని కొనుగోలు చేసిన నార్కోటిక్ డ్రగ్స్ ను హైదరాబాద్ తరలించాడని గుర్తించినట్టు డి ఐ ఉపేందర్ వివరించారు. నిందితుడు డా. మదన్ మోహన్ ను అరెస్ట్ చేసి కుషాయి గూడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని, అతని హాస్పిటల్ లోని మన్విత మెడికల్ షాప్ లైసెన్స్ రద్దు చేశామన్నారు

## మిడ్ మానేర్ నుండి 17 గేట్ల ద్వారా నీటి విడుదల

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం మానవాడ వద్దగల మధ్య మానేరు జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతుంది . రైతులకు సాగునీరు గ్రామాల్లో తాగు నీటి అవసరాల కోసం నీటిని విడుదల చేస్తున్నారు . జలాశయం నుంచి దిగువన 17 గేట్లను ఎత్తి 3260 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయానికి ఎస్ఆర్ఎస్పీ నుంచి కానీ కాలేశ్వరం నుంచి కానీ ఎలాంటి ఇన్ఫ్లో లేదు. జలాశయం పూర్తిస్థామర్థ్యం 27.55 టీఎంసీలు కాగా ప్రస్తుతం 10.52 టీఎంసీల నీరు శనివారం రోజు వరకు నిలువ ఉందని మిడ్ మానేరు అధికారులు ప్రకటన ద్వారా తెలిపారు.ద్వారా తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల వల్ల సమాజానికి మేలు

### -ఎంపీడీవో స్వరూప

**సూర్య కొడిమ్యాల**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకాన ంద డిగ్రీ పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్ల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని నేడు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొడిమ్యాల ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్నారని కొనియాడారు. ఈ శిబిరంలో భాగంగా ఏడు రోజులపాటు వివిధ నిర్మాణాత్మక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు ఎన్ఎస్ఎస్ శిబిరాలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ శిబిరం ప్రారంభ కార్యక్రమం సభాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ గోపికృష్ణ మాట్లాడుతూ ఏడు రోజుల శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొడిమ్యాల కొండాపూర్ గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ పలు సామాజిక అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత పైన సామాజిక అవగాహన ర్యాలీని నిర్వహిస్తూ గ్రామీణులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బాలకృష్ణారెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జీవన్ రెడ్డి, తిరుమలాపూర్ ఎంపీటీసీ బసనవేని మహేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ తిరుపతి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఆది రెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ గోపికృష్ణ కె సతీష్ కుమార్ అధ్యాపకులు బి మహేష్, రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

### - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు గమనించాలని కలెక్టర్ తెలిపారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఫిల్టర్ ప్లాంట్ ల నిర్మాణానికి భూమి పూజ

## -పాల్గొన్న సంస్థ డైరెక్టర్ ఎన్.వి.కె.శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడ సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1 లో నూతనంగా నిర్మిస్తున్న 35 ఎంఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల భూమి పూజ కార్యక్రమం శనివారం ఇక్కడి జిడికె-1,3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ హాజరై పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మికులు వారి కుటుంబాలు నివసిస్తున్న కంపెనీ క్వార్టర్ లకు శుద్ధమైన త్రాగు నీరు అందించేందుకు రూ.18 కోట్ల వ్యయంతో 35 ఎంఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని



వివరించారు. రామగుండం ఏరియా -1, గోదావరిఖని ప్రాంతానికి 20 ఎంఎల్ డి కెపాసిటీ, ఆర్జీ-2, 3 ఏరియాలకు 15 ఎంఎల్ డి కెపాసిటీ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌లను ఏడాది కాలంలో పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. త్వరిత గతిన ఇట్టి పనులను పుర్తి చేసి సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసించే కాలనీలకు సురక్షిత త్రాగు నీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) సూర్యనారాయణ, గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య, సింగరేణి సి.ఎం.ఓ.ఐ.ఎ ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దాతు శ్రీనివాస్, సి.ఎం.ఓ.ఐ.ఎ ప్రెసిడెంట్ మల్లేష్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఎస్ ఓటు జిఎం రాంమోహన్, ఏజీఎం(పర్సనల్) సిహెచ్.లక్ష్మి నారాయణ, ఎజియం(సివిల్) నాగేశ్వర్ రావు, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఏజెంట్స్ సైదులు, శ్రీనివాస్, సీనియర్ పిఓ బంగారు సారంగాపాణి తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు సకాలంలో ధాన్యం అప్పగించాలి

## అదనపు కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రబీ 2022-23 సీజన్ లో ధాన్యం టెండర్లు పూర్తి చేశామని, అట్టి టెండర్ అర్హత పొందిన సంస్థకు రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యం అప్పగించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం సివిల్ సప్లై కమిషనర్ వారిచే నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ పౌరసరఫరాల శాఖ అధికారి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ లతో కలిసి పాల్గొన్నారు.రబీ 2022-23 రైస్ డెలివరీ, ఖరీఫ్ 2023-24 సీఎంఆర్ రైస్ డెలివరీ , 2023-24 ఈ ఆసంగి పంట కొనుగోలు సన్నదత పై పౌరసరఫరాల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ లో పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించి వానాకాలం(ఖరీఫ్ )2023-24 సీజన్ కు సంబందించిన సిఎంఆర్ డెలివరీని అందరు మిల్లర్లు మొదలుపెట్టి, సకాలంలో పూర్తి చేయాలనీ అన్నారు.అదేవిధంగా రబీ 2023-24 సీజన్లో ధాన్యం సేకరణకు అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ స్కూల్‌లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

2024-25 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాదులోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మార్చి 19 లోగా దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం తెలిపారు. జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని,ఒకటవ తరగతిలో లంబాడిలకు మూడు, గోండు/నాయక్ పోడు వారికి ఒకటి, ఇతరులకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు.అభ్యర్థి 2017 జూన్ 1 నుండి 2018 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటేస్టెడ్ చేసిన మార్చి 19 మధ్యాహ్నం 12 గంటల లోగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని పెంపొందించుకోవాలి

**సూర్య సుల్తానాబాద్**



విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని పెంపొందించుకోవాలని సుల్తానాబాద్ మండల ఇంచార్జి విద్యాధికారి సురేందర్ అన్నారు. పట్టణంలోని కేరళ మోడల్ హైస్కూల్లో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను సురేందర్ శనివారం ప్రారంభించారు. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్ ల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందించేందుకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రోబోటిక్ ఫైర్ ఎక్స్టింఘిషర్, వర్టికల్ ఫార్మింగ్, గ్రీన్ హౌస్, లేజర్ సెక్యూరిటీ, డయాలసిస్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ వాటర్ లెవెల్ ఇండికేటర్, చంద్రయాన్, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్, వాషింగ్ మెషిన్ లకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించిన పలువురు విద్యార్థులను ఎంఈఓ సురేందర్ అభినందించారు. నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు అందరినీ ఆకటుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిజ్జు ఎస్. నాయర్, వైస్ ప్రిన్సిపల్ స్మిత ఎస్.నాయర్, సిఆర్పి సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని మైనింగ్ స్టాఫ్ సిబ్బంది ఓసీపీ-2 మేనేజర్ కె.వి.రామారావు కి మెమోరాండం అందచేశారు. ప్రమోషన్ పాలసీ విధానం మరియు క్యాడర్ స్కీంలను పరిష్కరించాలని, అలాగే జూనియర్ మైనింగ్ ఆఫీసర్(జెఎంఓ) ఇంటర్నల్ ఎగ్జామ్ కి పోయే మైనింగ్ స్టాఫ్ సోదరులందరికీ ఏ-1 లో ఎలాంటి సీనియార్టీ అవసరం లేకుండా అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ నాయకులు బత్తుల రమేష్, మహేష్, వెంకటేశం, కాశిపేట వెంకటస్వామి, సాదిక్, కుమారస్వామి, కె.కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 7వ తేదీన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌కి వేతనాలు చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ప్రతి నెల 07 వ తేదీన వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ కి వినతి పత్రం అందచేశారు. అదే విధంగా వేసవి కాలానికి సంబంధించిన మజ్జిగ ప్యాకెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, షెల్టర్స్, త్రాగునీరు, తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముసలి రమేష్, కుమారస్వామి, చంద్రమోహన్, సారయ్య, తిరుపతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొని లారీ బోల్తా

## -డ్రైవర్ మృతి, క్లీనర్ కు తీవ్ర గాయాలు

**సూర్య సుల్తానాబాద్**



చెత్త లోడుతో వెళ్తున్న ఒక లారీ డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని రాజానంద్ గాంలోని చెత్త ఆధారిత విద్యుత్ ప్లాంట్ కు వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్ ఢీ కొని పట్టణంలోని ప్రధాన రహదారిపై బోల్తా పడింది. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి భర్త గాజుల రాజమల్లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ ఘటనలో డ్రైవర్ రాజన్ చనిపోగా.. క్లీనర్ హితేంద్ర మున్నాలాల్ తీవ్రంగా గాయపడ్డాడు. డ్రైవర్, క్లీనర్లు ఇద్దరు మహారాష్ట్రలోని గున్దియా జిల్లా సిర్పూర్ గ్రామానికి చెందినవారీగా పోలీసులు గుర్తించారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు మంథనిలో బిఆర్ఎస్ నాయకుల నిరసన రాస్తారోకో

**సూర్య మంథని**



మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత ను ఈడీ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీలు కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని, ఈ క్రమంలో ముందస్తు సమాచారం లేకుండా ఆడబిడ్డను, మహిళా ప్రజాప్రతినిధి అని చూడకుండా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. కవితక్క అరెస్టును నిరసిస్తూ ఉద్యమాలు చేస్తామని, కాంగ్రెస్, బీజేపీల నియంత పోకడలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, ఆకుల కిరణ్, గట్టయ్య, మంథని లక్ష్మణ్, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో కమ్యూనికేషన్ వర్క్‌షాప్

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి ఎన్టీపీసీ కి చెందిన రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులలో పనిచేస్తున్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం శనివారం కమ్యూనికేషన్ వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమం ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు నేతృత్వంలో దీప ప్రజ్వలన తో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను వివరించారు. రెండు భాగాలుగా జరిగిన ఇట్టి సెషన్ ను ఉద్దేశిస్తూ శిశిర్ సిన్హా క్రైసిస్ కమ్యూనికేషన్, ఐపిఆర్, లావాదేవీల విశ్లేషణ, ఏదైనా సంస్థ యొక్క ఖ్యాతిని నిర్మించడం, నిర్వహించడం పై సుదీర్ఘంగా ప్రసంగించారు. 2వ సెషన్‌లో డా.వి.శ్రీనివాస్ సంభాషిస్తూ కమ్యూనికేషన్‌లో రాయడం యొక్క ప్రాముఖ్యతను, ఒకే విషయాన్ని చెప్పడానికి వివిధ మార్గాలను వివరించారు. ఈవర్క్‌షాప్‌లో 50 మందికి పైగా సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా శుక్రవారం రాత్రి షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ (ఎన్.సి.ఎస్.సి) సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్, డైరెక్టర్ జి.సునీల్ కుమార్ బాబు ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులోఎస్సీ కమ్యూనిటీ రిజర్వేషన్ల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించిన ప్రాంతాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.

# ఓసీపీ-2 విస్తరణకు 88 ఎకరాల భూసేకరణ

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ -2 ప్రాజెక్టు విస్తరణ కు 88 ఎకరాల భూసేకరణ చేయడానికి సింగరేణి యాజమాన్యం శనివారం ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేశారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామ శివారులో ఈ వ్యవసాయ భూమిని తీసుకోవాలని నిర్ణయించారు. మరో 2 సంవత్సరాలు బొగ్గు ఉత్పత్తి సాగాలంటే ... ఈ భూమిని తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. 60 రోజుల్లో ఈ భూమిని యాజమాన్యం ఎలాంటి, అభ్యంతరాలు ఉన్న భూసేకరణ అధికారి కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవలసి ఉంటుంది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం లోని అప్పన్నపేట, బ్రాహ్మణ పల్లి, బొంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బసంత్ నగర్ ఎస్ ఐ స్వామి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు, గ్రామాల్లో సిసి కెమెరా ల ఏర్పాటు ప్రాముఖ్యత పై గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో



**సూర్య సిరిసిల్ల టౌన్**

లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ సిరిసిల్లలో భారత రాష్ట్ర సమితి నాయకులు ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఎమ్మెల్సీ కవితను ఈడి బృందం అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి నాయకులు ధర్నా రాస్తారోకో చేపట్టారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రాష్ట్రంలో కేడి దేశంలో మోడీ ఒకటై కవితను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు.మోడీ దిగివచ్చి కవిత పై పెట్టిన కేసుల్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపిలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.అరెస్టు వారంటూ లేకుండా తెలంగాణ ఆడపడుచును అరెస్టు చేయడం సరికాదన్నారు.తెలంగాణ ప్రజల్లో కేసీఆర్,కేటీఆర్ లు నిలిచిపోయారని,కేంద్రం బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని,అరెస్టు చేసిన కవితను వెంటనే విడిచి పెట్టాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్,జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మాన్య రవి,అందే సుభాష్,పిల్లి రేణుక,పడగల మానస,వలస కృష్ణ హరి,కుంబాల మల్లారెడ్డి,గడ్డం నాగరాజు,కల్వకుంట్ల గోపాల్ రావు,మాట్ల మధు, రాజన్న,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో ఇరు వర్గాలకు సమన్యాయం

**-జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక**

**సూర్య సుల్తానాబాద్:**



లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహన దారులకు గత వారం రోజుల నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి 230 కేసులను పరిష్కరించునట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ , ఏపిపి శ్యాం ప్రసాద్, ఏజిపి మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, సుల్తానాబాద్, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రవణ్ కుమార్, శ్రీధర్, ఓంకార్ యాదవ్ లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర పఠన మందిరాల (మినీ గ్రంథాలయాల) ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**




తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పన్నూర్, ముస్త్యాలలో పౌర పఠన మందిరాల ఏర్పాటు చేయనున్నట్లు పెద్దపల్లి మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు (లడ్డు) ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడం జరుగుతుందని, పన్నూర్ లో నూతన గ్రామ పంచాయతీ లో తాత్కలికంగా రూమ్ లో పౌర పఠన మందిరము (మినీ గ్రంథాలయము) ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ముస్త్యాలలో గ్రామ పంచాయతీ కేటాయించిన భవనం లో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## కవిత అరెస్టుపై మున్సిపల్ చైర్మన్ నిరసన

**సూర్య జమ్మికుంట**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గం లో నిరసన కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ కేంద్రం సిబిఐ ఈడి ల ద్వారా భయపెట్టి రాబోయే లోక్ సభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందని విమర్శించారు కవిత విషయంలో న్యాయపోరాటం చేస్తామని తెలిపారు పార్టీ పట్టణ అధ్యక్షులు,టంగుటూరి రాజ్ కుమార్ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ పలువురు కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగంపై అవగాహన

**సూర్య-గోదావరిఖని**



సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమం లో భాగంగా శనివారం మెప్మా ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో మహిళా సమాఖ్యల సమావేశాలు నిర్వహించి ఓటు వినియోగం పై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ద్వారకా నగర్, అంబేద్కర్ నగర్, చంద్రబాబు కాలనీ లలో నిర్వహించిన సమావేశాల్లో నగర పాలక సంస్థ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ పాల్గొని ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకునేలా ఇంటింటికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఫారం 6, 7, 8 లపై అవగాహన కల్పించారు. నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేరు నమోదు, ఎలక్టోరల్ రోల్లో వారి ప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మారిన లేక మరణించిన కుటుంబ సభ్యుల పేరును తొలగించడం పై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఓటు వేయడం ఎలా, ఎన్నికల సమయంలో అవినీతి పద్ధతులను నిరోధించడానికి ఎన్నికల అధికారులకు, సిబ్బందికి ఎలా సహాయం చేయాలి అనే విషయాలను కార్పొరేటర్ మహిళలకు చెప్పుకొచ్చారు. ఇంకా ఈ సమావేశాల్లో మెప్మా టిఎంసి శ్వేత , సిఓ లు ఊర్మిళ , సమంత, కవిత , ఆర్.పి లు , స్వశక్తి మహిళా సంఘాల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణిలో బిసి లైజన్ ఆఫీసర్‌ను ఏర్పాటుచేయడం శుభపరిణామం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పని చేస్తున్న బి.సి ఉద్యోగుల పోరాట ఫలితంగా బిసి లైజన్ ఆఫీసర్‌ను నియమించడానికి ఆదేశాలు జారీ చేయడం శుభపరిణామమని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లు అన్నారు. ఆర్జీ-3 , ఏపిఏ జీఎం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు , మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , సింగరేణి సిఎండి బలరాం చిత్ర పటాలకు అధికారులు,ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.సి.ఈ. ఏ ఏరియా అధ్యక్షుడు కే.ఐలయ్య, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి కుర్మా రాజేందర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, అధికారులు కావూరి మారుతి, గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, ఎస్. శ్యామల, యూనియన్ నాయకులు డి.టి.రావు, శ్రీనివాస రావు, గంది శ్రీనివాస్ లతో పాటు క్లరికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన శేఖర్

**సూర్య పెద్దపల్లి**



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో మరి కొంతమంది నేతలు కూడా రాజీనామా బాట పట్టారు. పెద్దపల్లి బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ శేఖర్ తన పదవికి రాజీనామా చేశారు. ఆర్ఎస్పీ వెంటే ఉంటానని తెలియజేశారు.

## ఎంపీ బండిసంజయ్‌కి ధన్యవాదాలు తెలిపిన నాయకులు

**సూర్య బోయినపల్లి.**



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ బోయిన్పల్లి మండల అభివృద్ధికి నిధులు కేటాయించినందున ధన్యవాదాలు తెలుపుతూ శనివారం పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలోని కోరేం గౌడ సంఘం కమ్యూనిటి హాల్, బూరుగుపల్లి గ్రామానికి మున్నూరు కాపు సంఘ భవనం, ఐ మాస్ లైట్, బోయిన్పల్లి గ్రామ ముదిరాజ్ భవనం, బోయిన్పల్లి ఎస్సీ కాలనీలో ఐమాస్ లైట్, తడగొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఐమాస్ లైట్, విలాసాగర్ గౌడ సంఘ భవనం, నర్సింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనం, వరదవెల్లి గ్రామంలో దత్తాత్రేయ స్వామి దేవాలయం వెళ్లడానికి బోటు కొనుగోలు, నీలోజీపల్లి గ్రామంలో వైకుంఠ రథం, కొదురుపాక గ్రామంలో ఐమాస్ లైట్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు తన ఎంపీ నిధుల నుండి ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమీరిశెట్టి గంగయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు మారం ఉపేందర్. రెడ్డవేని రాజు బిజెపి సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, చింతలకోట శ్రీనివాస్,గోట్ల ఐలయ్య, తిప్పాని శ్రీనివాస్,మంద రవి, కనకరాజు లు పత్రికా సమావేశంలో మండలానికి వివిధ పనులకు నిధులు కేటాయించిన ఎంపీ బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## యాదవ, కురుమ కార్పొరేషను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**-రాష్ట్ర యాదవ సంఘం నాయకులు చెన్నవేన రమేష్**

**సూర్య, జమ్మికుంట రూరల్**

యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు చెన్నవేన రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటుతో యాదవ కురుమల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రుణపడి ఉంటామని అన్నారు. గత పాలకులు యాదవ, కురుమలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం యాదవ, కురుమ సంక్షేమ%శీ%, అభివృద్ధి కోసం పాటుపడుతున్నదనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## గ్రామ ముదిరాజ్ సంగం అధ్యక్షుడు గా జంగిడి మధు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల తడగొండ గ్రామ ముదిరాజ్ సంగం అధ్యక్షుడుగా శనివారం జంగిడి మధు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . జంగిడి మధు మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన ముదిరాజ్ కుల సభ్యులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యులు గరిగంటి రాములు, మామిండ్ల భూమయ్య,పాక శంకర్,పాక రవి, పిట్టల మల్లేశం, పిట్టల అఖిల్,మామిండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ ర్యాలీ

**సూర్య తిమ్మాపూర్**

పోషణ పక్షంలో భాగంగా శనివారం మహాత్మానగర్ కమ్యూనిటీ భవన్ తల్లులకు సమతుల్య ఆహారం,మొదటి 1000 రోజులు,ఇన్ఫంట్ %ఁ% యంగ్ చైల్డ్ ఫీడింగ్ ప్రాక్టీసెస్,పూర్వ ప్రాథమిక విద్య.. అంశాల పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తరువాత వాగేశ్వరి కాలేజీ విద్యార్థులతో కలిసి పోషణ అభియాన్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీలత, మహాత్మానగర్ అంగన్వాడీ టీచర్ కవిత, పద్మ,అంబికా... మహాత్మానగర్ ఏఎన్ఎం, ఆశలు,తల్లులు పాల్గొన్నారు.

